ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
ఆదివారం 16 మార్చి 2025





దాన ధర్మాల.. జకాత్

రంజాన్ మాసంలో ఇదో పవిత్ర కార్యక్రమం

- సంపాదనలో కొంత పేదలకు పంచాలని బోధిస్తున్న ఖురాన్
- డబ్బు, ఆస్తిపై వ్యామోహాన్ని దూరం చేయడమే పరమార్థం

కఠిన ఉపవాస దీక్షల మాసం రంజాన్. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో కఠోర నియమనిష్టలతో రోజా పాటిస్తారు. అలాంటి పవిత్ర మాసంలో ముస్లింలు పాటించాల్సిన మరో పవిత్ర కార్యక్రమం జకాత్. అంటే ఏడాది పాటు తాము సంపాదించిన దానిలో కొంత మొత్తాన్ని పేదలకు పంచిపెట్టడం. ఈ జకాత్ చెల్లించడం వల్ల ధనం పరిశుద్ధమవుతుందని, డబ్బు, ఆస్తులపై వ్యామోహం తగ్గుతుందని ఖురాన్ చెబుతోంది. అయితే 'నిసాబ్' నిర్ణయించిన పరిమాణం మేరకు ఈ జకాజకాత్ చెల్లించాల్సి ఉండగా.. ఇందులోనూ ఇచ్చేవారు, తీసుకునే వారికి ఉండాల్సిన అర్హతలను సూచించింది. ముఖ్యంగా నిరుపేదలు, అనాథలకు తప్ప నిసరిగా చెల్లించాలన్న పరమార్థం ఉందని మత పెద్దలు చెబుతున్నారు. - మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి

5

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : ఆదివారం సా.. 6.32 గం॥

సహర్ : సోమవారం ఉ..5.01 గం॥



అభివృద్ధికి అడుగులు

స్టేషన్‌ఘనపూర్‌కు నిధుల వెల్లువ

ప్రజాపాలన సభకు శివునిపల్లిలో సిద్ధమైన వేదిక

- నేడు సీఎం రేవంత్ రాక.. రూ.800కోట్ల పనులకు శంకుస్థాపన
- శివునిపల్లిలో 50వేల మందితో 'ప్రజాపాలన' బహిరంగసభ
- పటిష్ఠ ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం

జనగామ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. నియోజకవర్గంలోని పలు పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి భారీ మొత్తంలో నిధులు విడుదలవగా ఆ పనులకు ఆదివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారు. ముఖ్యంగా ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, డివిజన్ స్థాయి కార్యాలయాల సముదాయం, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, వంద పడకల ఆస్పత్రి సహా పలు అభివృద్ధి పనులు పట్టాలెక్కనున్నాయి. 13 శాఖలకు సంబంధించి 30 అభివృద్ధి పనులకు రూ.800 కోట్లు మంజూరవగా ఆ పనులకు రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. అలాగే 50వేల మందితో శివునిపల్లి వద్ద జరిగే 'ప్రజాపాలన' బహిరంగ సభ ద్వారా జిల్లాకు మరిన్ని వరాలు ఇస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే 'ప్రజాపాలన' సభకు వచ్చే వారు ఎండ ఇబ్బందులు పడకుండా జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేశారు. దాహార్తిని తీర్చేందుకు మంచినీటి, మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు. అలాగే సభకు వచ్చే వారి వాహనాల కోసం రెండు చోట్ల పార్కింగ్ పాయింట్లను ఇచ్చారు. సీఎం పర్యటన నేపథ్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి జనసమీకరణ చేస్తున్నారు. ఓవైపు కడియం శ్రీహరి, కాంగ్రెస్ శ్రేణులతో పాటు అధికారిక కార్యక్రమం కావడంతో మరోవైపు అధికారులు కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. సీఎం సభ కోసం నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి జనాన్ని తరలించేందుకు 260 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు.

సీఎం పర్యటన షెడ్యూల్ ఇలా

సీఎం రేవంత్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్‌లో 2.10గంటల పాటు పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12.25గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి స్టేషన్‌ఘన్‌పూర్ చేరుకుంటారు. మధ్యాహ్నం

మిగతా 5వ పేజీలో..



సభ స్థలిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం, సీపీ, కలెక్టర్

బహిరంగ సభను విజయవంతం చేయాలి

- స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఎంపీ కావ్యతో కలిసి విలేకరుల సమావేశం

5



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య

కన్నుల పండువగా శ్రీవేంకటేశ్వరుడి కల్యాణం



శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి, అలివేలు మంగ ఉత్సవవిగ్రహాలు



తాళిని చూపుతున్న అర్చకులు

- భక్తిపారవశ్యంతో పరవసించిన అనంతాద్రి
- కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పరిధిలోని అనంతాద్రి శ్రీస్వయంభూ జగన్నాథ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. శనివారం ప్రధాన అర్చకుడు గొడవర్తి చక్రధరాచార్యులు, అర్చకులు శ్రీనివాసచార్యులు, అనిరుద్ ఆచార్యులు, విశ్వం, విజయ్, గౌతమ్, చరణ్ వేద మంత్రోచ్ఛరణల నడుమ పెళ్లి తంతును నిర్వహించారు. తొలుత విశ్వక్సేనారాధన, స్వస్తి పున్యహావనం, రక్షబంధనం, యజ్ఞోపదీతరాధన, చూర్ణిక, లగ్నష్టకాం, జీహాబెల్లం, మాంగళ్యధారణ, తీర్థప్రసాదగోష్టి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణం ప్రారంభమై మధ్యాహ్నం వరకు జరిగింది. శ్రీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వార్లకు మాలే కాశీనాథ్ దంపతులు వెండి కిరీటాలను బహూకరించారు. పట్టువస్త్రాలు బవిరిశెట్టి వంశీకృష్ణ -మాధవి, ముత్యాల తలంబ్రాలు చందా కిరణ్‌కుమార్, రవిశంకర్, బొల్లం యాకయ్య లింగం- భారతలక్ష్మీ, నాగేశ్వర్‌రావు- సరస్వతి, పూలు వేణు సేవా సభ్యులు అందజేశారు.

పులకించిన పోయిన భక్తులు..

అనంతాద్రిలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని తిలకించడానికి భక్తులు జిల్లా కేంద్రం నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. ఆలయ ప్రాగణమంతా భక్తులతో కిటకిటలాడింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో శామియనాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామివారికి కల్యాణానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మాల మార్పిడి..

శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం అనంతరం కల్యాణ ప్రాంగణంలో ఇరువైపుల కూర్చున్న భక్తులకు అర్చకులు బంతిపూలతో చేసిన మాలను ఒకవైపు నుంచి మరొకవైపుకు విసిరేసుకున్నారు. అత్యంత ఆనందోత్సాహాల మధ్య శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు నాయిని ప్రభాకర్‌రెడ్డి దంపతులు, మల్యాల రంగారావు, భక్తులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లెనిన్‌వత్సల్ టొప్పో

టెన్త్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లాలో 46 సెంటర్లలో నిర్వహణ
- హాజరుకానున్న 8,194 మంది విద్యార్థులు
- అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో

మహబూబాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఎస్సెస్సీ ఎగ్జామ్స్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు మొత్తం 8,194 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, వారి కోసం 46 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడ కూడా మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సెల్‌ఫోన్‌లను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించవద్దని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. అదే విధంగా పరీక్ష సమయనికి బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. హాల్‌టికెట్ల డౌన్‌లోడ్, సెంటర్ల వివరాలు, ఇతర అంశాల కోసం విద్యాశాఖ జిల్లా కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేయడం జరిగిందని, సెల్ : 94925 85375లను సంప్రదించాలన్నారు.

ఈ సమావేశంలో తొర్రూరు ఆర్డీవో గణేష్, డీఈవో రవీందర్‌రెడ్డి, అధికారులు హరిప్రసాద్, శ్రీరాములు, శాంతకుమారి, రవీందర్ పాల్గొన్నారు.

జిల్లాకు 8 మంది హెడ్‌కానిస్టేబుళ్లు రాక



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్‌ను మొక్కను బహుకరిస్తున్న హెడ్‌కానిస్టేబుళ్లు

మహబూబాబాద్ రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : వివిధ పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహించి, పదోన్నతిపై 8 మంది హెడ్‌కానిస్టేబుళ్లు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి బదిలీపై వచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహూకరించారు. ఎస్పీ మాట్లాడుతూ 1996 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు వరంగల్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహించినట్లు చెప్పారు. బదిలీపై మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చినట్లు చెప్పారు. విధుల పట్ల అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.



కొత్తగూడలో మాట్లాడుతున్న ఉమారెడ్డి

ప్రకృతి విధానంలో వ్యవసాయం చేయాలి

సహ పరిశోధన సంచాలకుడు డాక్టర్ ఉమారెడ్డి

కొత్తగూడ, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి విధానంలో వ్యవసాయం చేసి మానవ ఆరోగ్యాన్ని కాపాడి, భూమి సారవంతం పెంచుకోవాలని వరంగల్ ప్రాంతీయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకుడు ఉమారెడ్డి సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మండల కేంద్రంలోని రైతు వేదికలో గిరిజన ఉపప్రణాళిక పథకం కింద శనివారం రైతు సదస్సు నిర్వహించారు. రైతులకు మేకలు, పశువులు పంపిణీ చేశారు. సదస్సులో కేవీకే సమన్వయ కర్త మాలతి, ఉద్యాన శాస్త్రవేత్త రాంబాబు, వ్యవసాయ శాఖ సహ సంచాలకుడు శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ అధికారి రాజు, ఉద్యాన అధికారి శాంతి ప్రియదర్శిని, వెటర్నరీ వైద్యుడు శ్రీకాంత్, ఏఈవోలు రాజు, మునిప్రసాద్, వినోద్, అరవింద్, రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

తొర్రూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి, షీ-టీమ్స్ ఎస్సై ఆనందం అన్నారు. శనివారం తొర్రూరులోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ ఘటనలపై 1930 నెంబర్‌కు కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100, షీ-టీమ్ నెంబర్ 8712656935కు ఫోన్ చేస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. హెచ్‌ఎం శైలజ, శివకుమార్, శ్రీకాంత్, పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర సర్కార్

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ



మహబూబాబాద్‌లో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న నూనావత్ రాధ

మహబూబాబాద్ టౌన్, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీటవేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ అన్నారు. మహబూబాబాద్ డీసీసీ కార్యాలయంలో శనివారం మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని చెప్పారు. మహిళా కాంగ్రెస్ పటిష్ఠానికి పాటుపడాలని. జిల్లాలో అత్యధికంగా సభ్యత్వాలను నమోదు చేసి రాష్ట్రంలో జిల్లాను నంబర్ వన్ స్థానంలో నిలపాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మహిళాకాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా నేతలు ఆంగోతు సుగుణ, కావ్యశ్రీరెడ్డి, జ్యోతిరెడ్డి, రాజమ్మ, లక్ష్మీ, సరస్వతి, నిర్మలారెడ్డి, విజయ, కవిత, మహేశ్వరీ పాల్గొన్నారు.



రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి

- సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి
- 26 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



ఉద్యోగంలో చేరిన వారితో జీఎం రాజేశ్వర్‌రెడ్డి

కృష్ణకాలనీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ఉద్యోగంలో చేరిన వారంతా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి అంకితభావంతో పనిచేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సింగరేణి సంస్థలో నూతనంగా చేరిన 26 మందికి శనివారం నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలో చేరుతున్న వారు క్రమశిక్షణతో పని చేయాలన్నారు. మొదటి రోజు నుంచే నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనకై పట్టుదలతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలో ఉద్యోగం సాధించడం అదృష్టంగా భావించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి మారుతి, అధికారులు గుండు రాజు, శ్రావణ్ కుమార్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

కేన్ ప్రాంతాన్ని సందర్శించిన పరిశోధక బృందం



కేన్ మొక్కలను పరిశీలిస్తున్న పరిశోధకులు, విద్యార్థులు

వెంకటాపూర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలంపేట గ్రామ శివారులో ఉన్న కేన్ మొక్కల ప్రాంతాన్ని వరంగల్‌కు చెందిన అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల అధ్యాపకులు, వృక్షశాస్త్ర పరిశోధకులు, కేన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ డాక్టర్ సుతారి సతీష్ శనివారం సందర్శించారు. పరిశోధనలో భాగంగా ఇక్కడ లభించే అరుదైన కేన్ మొక్కల స్థితిగతులు, పరిశోధన చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణలోనే ఉన్న ఏకైక కేన్ ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఇక్కడ సుమారు 125 జాతుల మందు మొక్కలు ఉండి వివిధ రకాలైన రోగాలను నయం చేయడానికి ఆయుర్వేదంలో ఉపయోగించబడుతున్నాయని తెలిపారు. అంతేకాక ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజు ఆయుర్వేదానికి ప్రశక్తి పెరుగుతున్న దరిమిలా ఇక్కడ 51 ఎకరాల్లో లభించే ఈ అరుదైన మొక్కలను కాపాడుకుని ఆరోగ్య భారత్‌ను నిర్మించాలని అన్నారు. డాక్టర్ సుతారి సతీష్ మాట్లాడుతూ 51 ఎకరాల చుట్టూ కందకం తవ్వించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కేన్ మొక్కల ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వు జోన్‌గా ప్రకటించాలన్నారు., కెనోపీవాక్ పేరుతో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాలని, తద్వారా ఈ అరుదైన కేన్ మొక్కల ప్రాంతాన్ని రక్షించుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. పరిశోధన బృందంలో ఆయుర్వేద పరిశోధక విద్యార్థులు నిఖిత, కృష్ణసాయి, ఆకాష్, సుమ, తదితరులు పాల్గొన్నారు.

గోవిందా.. గోవిందా..

- కొనసాగుతున్న కోటంచ లక్ష్మీనరసింహస్వామి జాతర
- గజవాహన యాత్రకు పోటెత్తిన భక్తజనం

రేగొండ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కోరిన కోర్కెలు తీర్చే కోటంచ లక్ష్మీనరసింహస్వామి జాతరకు జనం పోటెత్తారు. ఏడో రోజు ప్రధాన అర్చకులు బుచ్చమాచార్యులు, శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో నిత్యపూజలు జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలు, పెద్దలు తరలివచ్చి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. జోగయ్యపల్లి, లింగాల గ్రామస్తులు భక్తితో చేసిన గజవాహన సేవను తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

కనులు చూడతరమా గజవాహన యాత్ర

ఒకవైపు అమ్మాయి(లక్ష్మీ అమ్మవార్లు) తరపువారు, మరోవైపు అబ్బాయి(లక్ష్మీనరసింహస్వామి) తరపువారు చేసిన హడావిడి ఆసక్తిగా మారింది. ఎవరికి వారు నృత్యాలు, భక్తి గీతాలతో పరవశిస్తూ చేసిన



గజవాహనాలకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

గజవాహన యాత్ర ఉత్సవాన్ని చూడడానికి మహిళలు, భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. జోగయ్యపల్లి నుంచి కనుకుంట్ల వంశస్తులు, లింగాల గ్రామం నుంచి ఆ గ్రామస్తులు ఈ గజ వాహన యాత్ర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కాగా, శుక్రవారం రాత్రి లక్ష్మీనరసింహస్వామి గజవాహనం లింగాల గ్రామం నుంచి కోటంచకు చేరుకుంది. శనివారం జోగయ్యపల్లి నుంచి అమ్మవారిని పూలతో అలంకరించిన గజ వాహనంపై ఊరేగింపుగా కోటంచ ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం రెండు గ్రామాల వారు స్వామి, అమ్మవార్లను పరస్పరం మార్చుకుని గజవాహనాలపై పుర వీధులలో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా యువకులు, మహిళలు కోలాటాలు నృత్యాలతో అలరించి తమ భక్తిని చాటుకున్నారు.

అలరించిన డోలోత్సవం

లక్ష్మీనరసింహస్వామి, లక్ష్మీ అమ్మవార్లను కోటంచ, లింగాల గ్రామస్తులు తీసుకొని వచ్చి అలంకరించిన ఊయలలో కూర్చోబెట్టారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన భక్తులు స్వామి వారికి వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతి పాటలు పాడుతుండగా ఊయలను ఊపారు. భక్తులు భక్తిపారవశ్యంతో నృత్యాలు చేస్తుండగా స్వామి వారి డోలోత్సవం పూర్తి చేశారు.



కోటంచలో గజ వాహనాలపై లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్లను ఊరేగిస్తున్న భక్తులు

దర్శించుకున్న ప్రముఖులు

లక్ష్మీనరసింహస్వామి వారిని మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, సీఐ మల్లేష్ యాదవ్ దర్శించుకుని పూజలు చేశారు. అలాగే జిల్లా వైద్యాధికారి మధుసూదన్ స్వామి వారిని దర్శించుకుని వైద్య శిబిరాన్ని సందర్శించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఈవో మహేష్, ఆలయ చైర్మన్ భిక్షపతి ఏర్పాట్లను పరిశీలించారు. సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై సందీప్‌కుమార్‌లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతాఏర్పాట్లను పర్యవేక్షించారు.

సార్ ఎక్కడ?

- మెడికల్ కాలేజీలో కనిపించని ప్రిన్సిపాల్

భూపాలపల్లి కలెక్టరేట్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): పేదింటి బిడ్డలకు వైద్య విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్లక్ష్యపు నీడలు కమ్ముకుంటున్నాయి. విద్యార్థులు, అధ్యాపకులను పర్యవేక్షించాల్సిన ప్రిన్సిపాలే కాలేజీ మొఖం చూడటం లేదు. భూపాలపల్లి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం విధుల్లో ఉన్న ప్రిన్సిపాల్ మధ్యాహ్నం వరకు కాలేజీ వైపు కన్నెత్తి చూడనేలేదు. కాలేజీలో ఉండి పర్యవేక్షించాల్సిన ప్రిన్సిపాలే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో విద్యార్థులు, అధ్యాపకులు గాడి తప్పుతున్నట్లు సమాచారం. కలెక్టర్ రాహుల్‌శర్మ మెడికల్ కాలేజీపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డు వెంట ప్రమాదకరంగా బావులు

- గత నెలలో సైకిల్ సహా బావిలో పడి వ్యక్తి మృతి
- ఇంటికన్నె రోడ్డు దుస్థితిపై వాహనదారుల ఆందోళన

కేసముద్రం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం నుంచి వెంకటగిరి, ఇంటికన్నె గ్రామాలకు వెళ్లే డబుల్‌రోడ్డు వెంట పలు చోట్ల బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. సింగిల్ బీటీ రోడ్డుగా ఉన్న ఈ మార్గాన్ని కొద్దినెలల క్రితం డబుల్ బీటీరోడ్డుగా అభివృద్ధి చేశారు. ఐదు కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డు వెంట ఐదారు వ్యవసాయ బావులు ప్రమాదకరంగా పొంచి ఉన్నాయి. కేసముద్రం బైపాస్‌రోడ్డు వెంట ఉన్న బావిలోకి 2022, అక్టోబరు, 28న కారు దూసుకెళ్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లికి చెందిన భద్రు, అచ్చాలి దంపతులు, మహబూబాబాద్ పట్టణం సురేష్‌నగర్‌కు చెందిన లలిత, ఆమె కుమారుడు గుగులోత్ నరేష్‌లు మృతి చెందారు. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు. కేసముద్రం-ఇంటికన్నె మార్గంలోని డబుల్‌బీటీ రోడ్డులో గతనెల 1న రోడ్డు వెంటనున్న బావిలోకి సైకిల్ తొక్కుతూ ప్రమాదవశాత్తు ఇంటికన్నెకు చెందిన చెలగోల చిన్న దూడయ్య(45) పడి మృతి చెందాడు. వెంకటగిరి, ఇంటికన్నె రోడ్డులో సైడ్‌బర్మ్ స్థానంలో బావులు ఉండడంతో ఈ రెండు ప్రమాదాలను గుర్తుతెచ్చుకుంటూ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఆర్‌అండ్‌బీ ఏఈ అనీల్‌ను వివరణ కోరగా ఇంటికన్నె మార్గంలో ప్రమాదభరితంగా ఉన్న బావుల వద్ద రక్షణ గోడ నిర్మించేందుకు, వీలులేని చోట పూడ్చివేతకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అనుమతి రాగానే చర్యలు చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి త్వరితగతిన ఈ బావుల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



కేసముద్రం-ఇంటికన్నె మార్గంలో రోడ్డుకు ఒకేచోట ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న బావులు

అంతర్ జిల్లా నేరస్థుడి అరెస్ట్

- 108 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మానుకోట డీఎస్పీ తిరుపతిరావు



కేసు వివరాలు వెల్లడిస్తున్న మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు

మహబూబాబాద్‌రూరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లా నేరస్తుడు పూనెం రాజును అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 108 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు శనివారం తెలిపారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేసువివరాలను వెల్లడించారు. కురవి బస్టాండ్ వద్ద సీసీఎస్ సీఐ హత్తిరాం, ఎస్సై తహేర్‌బాబా, గోపి, సతీష్‌లు పెట్రోలింగ్ చేస్తుండగా, ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కన్పించడంతో.. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించినట్లు చెప్పారు. దీంతో తాను చేసిన నేరాలను ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన పూనెం రాజుపై వివిధ జిల్లాల్లో 11 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. 2024 జూలై నుంచి మార్చి 2025 వరకు పలు చోరీలకు పాల్పడినట్లు చెప్పారు. కురవి పోలీస్‌స్టేషన్ పరిధిలో తేజావత్‌తండా, కంచర్లగూడెంలో 1, కారేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 8, టేకులపల్లి, భద్రాద్రి కొత్తగూడెం పరిధిలో 2, వెరసి మొత్తం 11 కేసులు నమోదైనట్లు చెప్పారు. ఈ కేసును చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్న సీసీఎస్ సీఐ హత్తిరాం, ఎస్సైలు తహేర్ బాబా, సతీష్, గోపి, సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ అభినందించి రివార్డులు అందించినట్లు డీఎస్పీ తెలిపారు.



WANTED
★ Wanted Female Marketing Executive's for a Reputed Pvt.Ltd Company, Salary : 12,000-20,000 Quali:- Inter/Degree, Age : 24 to 30 Contact : 7660009009, 7036229903
AJW-217369

WANTED
★ పవన్ ఎలక్ట్రికల్ షాపులో పని చేయడానికి అర్జెంట్‌గా వర్కర్ కావలెను. డిమార్ట్ పక్కన, అధాలత్, హన్మకొండ. సం॥ప్ర॥ 9032875606
AJW-226205

WANTED
★ ప్రముఖ 3 వీలర్ ఆటోషోరుంలో పనిచేయుటకు సెల్స్ ఎగ్జిక్యూటివ్స్ (అర్బన్ & రూరల్) కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్. రుక్మిణి ఎంటర్‌ప్రైజెస్, హంటర్ రోడ్, వరంగల్. సం॥ప్ర॥ 966699780, 7799181676
AJW-217365

WANTED
★ మడికొండ (ధర్మసాగర్) దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మంచి ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. సం॥ప్ర॥8247771016, 8247771525
AJM-12932

WANTED
★ హన్మకొండ లోని ప్రముఖ కో-ఆపరేటివ్ బ్యాంకు నందు పనిచేయుటకు బ్యాంకింగ్ రంగంలో అనుభవం గల Accountants, Cashier, Service Managers కావలెను. అర్హత : డిగ్రీ/M.B.A. సం॥ప్ర॥ 9441863251.
AJW-226244

JOBS / WANTED
★ ప్రముఖ సంస్థ యందు పని చేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executies & Electricians అర్జెంటుగా కావలెను. సం॥ప్ర॥ 9392290593
AJW-5781

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
★ Wgl లో గల టెక్స్‌టైల్ పార్క్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. అర్హత : S.S.C వయస్సు : 18 సం॥ల పైన జీతం: 13,000/- నుండి 16,000/- +E.S.I., E.P.F. సం॥ప్ర॥ 9848022608, 8978459111
AJW-491

PLOT FOR SALE
★ 300 గజాల E/F ప్లాటు, 6 ఫీట్ల ఎత్తుతో చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి, 12/12 ఫీట్లతో రూము నిర్మించి GWMC ఇంటి నెంబర్‌తో గల రెడ్డిపురం సాయికృప కాలనీలో గల ప్లాటు అమ్మబడును. గజము ఒక్కంటికి రూ॥23,000/- సం॥ప్ర॥ 9395561655
AJW-226216

PLOTS FOR SALE
★ ఆరేపల్లి రింగ్‌రోడ్డు ప్రతిమా & NSR హాస్పిటల్స్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు, వ్యవసాయ భూములు అమ్మబడును.ములుగు రోడ్డు లో ప్లాట్లు, ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ అమ్మబడును/కొనబడును. సం॥ప్ర॥ 9281141001
AJW-4066

PLOT FOR SALE
★ వరంగల్ పూప్పాలగుట్ట ఎసిరెడ్డి కాలనీ 4 Ways Road Face 34X75 సైజు Plot 280 Yards గల కమర్షియల్/ నివాస యోగ్యమైన క్లియర్ టైటిల్ ప్లాటు అమ్మకమునకు గలదు కావలసిన వారు సం॥ప్ర॥8106252007,9393822868
AJW-226429

3+2 స్కీం కలదు

FOR SALE
★ An Reputed Book Stall and xerox Shop for Sale. Near Nayeemnagar, Opposite to police Head Quarters, Hanamkonda. Contact : 8074797209
AJW-226245

SHOP FOR SALE
★ Shutter for Sale at Shapurji Complex, Ground Floor, Shop No-18, 360 Sft 12x30 Size East Face, Opp : Police Station, Kazipet. Contact : 9000935789
AJW-217383

COMMERICAL SPACE RENT
★ 2250 Sft fully Furnished Office Space Available for Rent, NGO's Colony Main Road Near Sumangali Function Hall. Cell.No: 9502299500, 9849155229
AJW-226399

KUDA PLOTS FOR SALE
★ పెద్దపెండ్యాలలో 8,500/- గజం. రాఘువాపూర్ లో 7,500/- గజం. 2 లక్షలు డౌన్‌పేమెంట్‌లో EMI సౌకర్యం గల ప్లాట్లు కలవు. సం॥ప్ర॥ 9553182182
AJW-217361

HOUSE FOR SALE
★ KU'X' Road, Tata Motors Dream Land ఫంక్షన్ హాల్ ఎదురుగా, అక్షర కాలని మెయిన్ రోడ్డు 200 చ॥గ॥లలో G+2 నూతనంగా నిర్మించబడుతున్న, అన్ని వసతులు గల ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును.సం॥ప్ర॥ 9849007864
AJW-217368

ప్లాటు అమ్మబడును
★ హనుమకొండ NIT దర్గా రోడ్డులో 266 గజాలు మరియు ప్రకాశ్‌రెడ్డిపేట మైత్రివనం కాలనీలో 300 గజాల ప్లాట్లు అమ్మబడును. నో బ్రోకర్స్. సం॥ప్ర॥ 9849362882
AJW-27809

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

TO - LET
★ హన్మకొండ చౌరస్తా వీణా బజార్ దగ్గర అన్నపూర్ణ మెస్ కిరాయికి ఇవ్వబడును. హాస్టళ్లకు, హాస్పిటల్స్‌కు, గోదాములకు అనుకూలమైనది & 1st ఫ్లోర్‌లో సింగిల్ రూమ్ రెంటకు ఇవ్వబడును. సం॥ప్ర॥ 8008795910, 9393743896
AJW-226493

TO - LET
★ #1-7-1589 శ్రీనివాసనగర్, కాశీబుగ్గ ఈశ్రేత్రం వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 1st floor 2BHK for family. Rent Rs.8,500/- 24/7 Water & అన్ని వసతులు కలిగిన ఇల్లు కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9395561655
AJW-226236

కిరాయికి ఇవ్వబడను
★ ఖిలావరంగల్ 2nd స్టేజీ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పైన 2nd Floor 1800 చ॥గ॥ గల హాలు/భవనము, విలేఫంక్షన్లకు, ఏదైన ఫైనాన్స్, బిజినెస్ గాని ఏదైన ఆఫీస్‌లకు గాని కిరాయికి/లీజుకు ఇవ్వబడును. కావలసిన వారు సం॥ప్ర॥ 9393822868, 8106252007
AJW-226428

సీమ పందులను పెంచండి
★ నామోషీ పడకుండా వ్యాపారంగా ఫామ్ పెట్టండి. 10సం॥ అనుభవం గల వారిచే సూచనలు, సలహాలు, ఇస్తూ బై బ్యాక్ అగ్రిమెంట్ కలదు. వివరాలు S.V. ఆగ్రో ఫార్మ్స్, వరంగల్ సం॥ప్ర॥ 9959426718
AJW-226237

సాయి సేవా వృద్ధాశ్రమము
★ హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత 10 సం॥ల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సం॥ప్ర॥ 9848444020, 9949189357
AJW-226395

ఉద్యోగవకాశాలు
★ పార్ట్ టైమ్ జాబ్స్ నెలకు రూ.9,000/- మీ ప్రతిభను బట్టి అదనపు ఆదాయం సంపాదించుకునే అవకాశం. కనీస అర్హత : 10వ తరగతి. సం॥ప్ర॥9606094176
AJW-226228

COACHING
★ Coaching for POLY-CET, TSRJC & ECET. Tuitions for Diploma, B.Tech and Inter Students. KALESHWARI INSTITUTE OF MATHS AND SCIENCE. MG Road, Warangal. Contact : 8125080314, 9032857572
AJW-228232

టూర్స్ & ట్రావెల్స్
★ శ్రీరంగం రామేశ్వరం, మదురై, కన్యాకుమారి, త్రివేండ్రం గురువాయూర్ పళని అరుణాచలం స్లీపర్ కోచ్ బస్ 22,500/- (20-03-2025 సాయంత్రం) పూర్తి వివరాలకు సం॥ప్ర॥ 9949758499
AJW-226095

HEALTH CARE
★ ఆత్మీయ రిహాబ్ సెంటర్ నందు న్యూరో రిహాబిలిటేషన్, ట్రామాకేర్, వృద్ధుల సంరక్షణ, ట్రాకాయోస్టమీ తదనంతర సేవలు, క్యాన్సర్ చికిత్స, క్రిటికల్ గాయాల సంరక్షణ, బెడ్ సోర్స్ డ్రెస్సింగ్ చేయబడును..శ్రీలక్ష్మి ivf సెంటర్ అంబేద్కర్ సర్కిల్.HNK. 9440325526, 7288069222.
AJH-13254

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

CHANGE OF NAME
★ I, RAVULA MANASA, W/o. GANTA JAYANTH REDDY (Old Name) H.No: 1-4-110/4, Shikhar Khan Gadda, Mahabubabad, Mahabubabad Dist. T.G., Pin 506 101. I have Changed my Name as GANTA MANASA W/o. GANTA JAYANTH REDDY (New Name) for all future purposes
AJW-226096

అర్జెంట్‌గా కావలెను
★ తొర్రూర్ మెయిన్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం నుండి బస్ డిపో వరకు 50 నుండి 100 గజాలు ప్లాటు (ఖాళీ స్థలం) అర్జెంటుగా కావలెను. పూర్తి వివరాలకు సం॥ప్ర॥ 9346630520, 8125808933
AJW-226097

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

భూపాలపల్లి అడవిలోనే ఆడపులి సంచారం!

- రెండో రోజు పాదముద్రలను గుర్తించిన అధికారులు
- సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

కృష్ణకాలనీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి మండలంలోని అడవుల్లోనే ఆడ పులి సంచరిస్తోంది. రెండో రోజు సైతం అటవీ శాఖ అధికారులు ఆడపులి ఆనవాళ్లను గుర్తించారు. రాంపూర్-కమలాపూర్ అటవీ ప్రాంతంలో పులి సంచరించడాన్ని పాదముద్రల ద్వారా గుర్తించారు. మరో మూడు, నాలుగు రోజులు ఇదే ప్రాంతంలో పులి సంచరించనున్నట్లు అధికారులు భావిస్తుండగా ఆసమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కాటారం మండలంలోని మేడిపల్లి, కొత్తపల్లి, భూపాలపల్లి మండలంలోని రాంపూర్, కమలాపూర్, చికెన్‌పల్లి గ్రామాల్లో పులి సంచరిస్తోందని.. ప్రజలు అడవుల్లోకి వెళ్లొదని డప్పు చాటింపు చేశారు. మరోవైపు ఏదైనా పరిస్థితుల్లో పులి సంచరిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అటవీ అధికారులు సూచనలు చేస్తూ సోషల్ మీడియా వేదికగా అవగాహన కల్పిస్తున్నారు.



రాంపూర్-కమలాపూర్ అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు గుర్తించిన ఆడ పులి పాదముద్రలు

- కాటారం : కాటారం అడవుల్లోని నీటి వనరులు, కాలిబాటల్లో పగ్‌మార్క్స్(పులి పాదముద్రలు)తో పులి ఇక్కడే తిరుగుతున్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. అడవుల్లో పెద్దపులి సంచరించినట్లు ఆనవాళ్లు కనిపించగా పులి జాడ కోసం కాటారం, మహదేవపూర్ ఎఫ్‌ఆర్వోలు స్వాతి, రవికుమార్ నేతృత్వంలో పలువురు అటవీ అధికారులు, సిబ్బంది అడవులను జల్లెడ పట్టారు. పులి సంచారానికి సంబంధించి వీరాపూర్ బీట్ పరిధిలోని అడవుల్లో పాదముద్రలు(పగ్ మార్క్స్) కనిపించడంతో అడవుల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ఇతరులు అడవుల్లోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. పులి జాడ, ఇతర వివరాలు తెలుసుకోవడానికి జన్నారం అభయారణ్యం ట్రాకర్స్‌తో పాటు హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ స్వచ్ఛంద సంస్థకు చెందిన ట్రాకర్స్ సైతం అడవుల్లో అధికారులతో కలిసి తిరిగినట్లు సమాచారం. పులి ఈ ప్రాంతంలోనే సంచరిస్తున్నట్లు వారు నిర్ధారించినట్లు తెలుస్తోంది. జిల్లాలోని భూపాలపల్లి డివిజన్‌లో ఆడ పులి, మహదేవపూర్ డివిజన్‌లో ఓ మగ పులి సంచరిస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి మహబూబాబాద్‌లోని ఓ లాడ్జిలో ఆత్మహత్యకు పాల్పడినట్లు టౌన్ ఎస్సై శివకుమార్ శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం... జిల్లా కేంద్రంలోని రాంచంద్రాపురం కాలనీకి చెందిన వెల్పుల వీరయ్య(65) పంచాయతీరాజ్ శాఖలో అటెండర్‌గా విధులు నిర్వహించి రెండేళ్ల క్రితం పదవీవిరమణ పొందారు. ఆస్తి పంపకాల విషయంలో కుటుంబంలో కొద్దిరోజులుగా గొడవలు జరుగుతున్నట్లు చెప్పారు. దీంతో మనస్తాపానికి గురైన ఆయన మూడ్రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి లాడ్జిలో రూంను అద్దెకు తీసుకున్నాడు. శనివారం ఉదయం గదిలో నుంచి వీరయ్య బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన లాడ్జి యాజమాని తలుపులు పగులగొట్టి చూడగా ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. లాడ్జి యాజమాని వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం వీరయ్య మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు యాకాంబ్రం, ఐలేష్, కుమార్తె కల్యాణి ఉన్నారు. భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రామప్పను సందర్శించిన జపాన్ దేశస్థులు

వెంకటాపూర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని జపాన్ దేశానికి చెందిన యూట్యూబర్స్ రైవుటాసైట్, , మాయో, ఇండోకర్రికోలు శనివారం సందర్శించారు. ఈసందర్భంగా వారు రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు దేవాలయ శిల్పకళా సంపదను వీక్షించి అబ్బురపడ్డారు. ఆలయ చరిత్ర, విశిష్టత గురించి గైడ్ విజయ్ కుమార్ వారికి వివరించారు. అక్కడి నుంచి సరస్సు వద్దకు చేరుకుని బోటింగ్ చేస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.



జపాన్ దేశస్థులకు ఆలయ శిల్పకళా సంపద గురించి వివరిస్తున్న గైడ్ విజయ్‌కుమార్

వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించాలి

- సమీక్ష సమావేశంలో డీఎంహెచ్‌వో గోపాల్‌రావు



సమీక్షలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

ములుగు కలెక్టరేట్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): వేసవిలో జిల్లాలోని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి గోపాల్‌రావు వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ములుగులో జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం మాతా,శిశు సంరక్షణ బృందం సిబ్బంది, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, పాఠశాలల పిల్లలు వడదెబ్బ నుంచి రక్షణ పొందేందుకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎవరూ వడదెబ్బ బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు సమన్వయంతో శిశు సంరక్షణ సిబ్బంది నిర్దిష్టమైన ప్రణాళికలు తయారుచేసుకుని గర్భిణులు, బాలింతలకు నిరంతర పరీక్షలు నిర్వహించాలన్నారు. గర్భిణులలో రక్తహీనతను గుర్తించి వారికి పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలని, సాధారణకాన్పు ఉపయోగాలు, సిజేరియన్ కాన్పు వల్ల జరిగే నష్టాలను వివరించాలన్నారు.

ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలోని అన్ని హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలోని పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించాలని, వడదెబ్బ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు.సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీకాంత్, పవన్‌కుమార్, రణ ధీర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పూర్ణ, సంపత్‌రావు, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరహరి, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

దాన ధర్మాల.. జకాత్

సండే స్పెషల్ SUNDAY SPECIAL

- రంజాన్ మాసంలో ఇదో పవిత్ర కార్యక్రమం
- సంపాదనలో కొంత పేదలకు పంచాలని బోధిస్తున్న ఖురాన్
- డబ్బు, ఆస్తిపై వ్యామోహాన్ని దూరం చేయడమే పరమార్థం



మహబూబాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కఠోర ఉపవాస దీక్షలతో నెల రోజుల పాటు కొనసాగే రంజాన్ మాసంలో అతి ముఖ్యమైన పవిత్ర కార్యక్రమం జకాత్. జకాత్ అంటే తాము సంపాదించే దానిలో కొంత మొత్తాన్ని పేదలకు పంచిపెట్టడం. ముస్లింలు ఈ జకాత్‌ను తప్పనిసరిగా పాటించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆ ప్రకారం ముస్లింలు రంజాన్ మాసంలో దానధర్మాలు చేస్తుంటారు. ఉపవాసం (రోజా) శారీరక ఆరాధన కాగా, జకాత్‌ను ఆర్థిక ఆరాధనగా భావిస్తారు. జకాత్ చెల్లించడం వల్ల ధనం పరిశుద్ధ పరచబడుతుందని చెబుతారు. మానవుల్లోని ధనవ్యామోహాన్ని దూరం చేయడానికే అల్లాహ్ అతనిపై జకాత్ ఫర్జ్ (తప్పనిసరి) చేస్తారు. ఇస్లామియా (షరియత్) రీత్యా జకాత్ చెల్లించడం తప్పనిసరి. సమాజంలోని నిరుపేదల హక్కు అయిన జకాత్ చెల్లించకపోతే అది పరలోక జీవితంలో ఎంతటి విషమ పరిణామానికి గురికావాల్సి వస్తుందో ఈ హదీసు తెలియజేస్తుందని ముస్లింల నమ్మకం. జకాత్ చెల్లించడానికి అర్హులైన విశ్వాసులు తమ సంవత్సరం సంపాదనలో కొంత నిర్ణీత మొత్తాన్ని నిరుపేదలు, అనాథలకు తప్పనిసరిగా చెల్లించాలి. క్రమశిక్షణ, ఓర్పు, సహనానికి మారుపేరైన ఇస్లాం మతంలోని ముస్లింలకు ఈ నెలలో ఆ లక్షణాలు అద్దం పట్టేలా కన్పిస్తాయి.

జకాత్ సొమ్ముకు అనర్హులు వీరే..

జకాత్ ఎవరు పడితే వారు.. ఎవరికంటే వారికి ఇవ్వడానికి కుదరదు. ముఖ్యంగా తండ్రి, తల్లి, తాత, ముత్తాత, నాయనమ్మ, అమ్మమ్మ, అమ్మమ్మతల్లి, నాయనమ్మ తల్లి, కొడుకులు, కూతుళ్లు, మనుమలు, మనుమరాళ్లు, మనుమల సంతానం, మనుమరాళ్ల సంతానం అంతే కాదు భర్తకు భార్య కానీ, భార్యకు భర్త కానీ జకాత్ ఇవ్వకూడదు.

ఎలా చెల్లించాలి ? ఎవరెవరు చెల్లించాలి ?

ధర్మశాస్త్రం (షరిషత్) 'నిసాబ్' నిర్ణయించిన పరిమాణం మేరకు యాభై రెండున్నర తులాల వెండి, ఏడున్నర తులాల బంగారం ఉండి సంవత్సరం గడిస్తే వాటి వెలకట్టి నూటికి రెండున్నర రూపాయల చొప్పున బీదవారికి చెల్లించాలి. అదే విలువల గల వెండి, బంగారాన్ని జకాత్‌గా చెల్లించవచ్చు. వెండి, బంగారాల వెలకు సరిపడు కరెన్సీ నోట్లు, నాణేలు ఉండి సంవత్స రం గడిచిపోతే వాటిపై కూడా నూటికి రెండున్నర రూపాయల చొప్పున జకాత్ తీసి పేదవారికి ఇవ్వాలి. వ్యాపారం ప్రారంభించిన తేదీ నుంచి సంవత్సరం గడిచిన తర్వాత స్టాకు విలువ, నగదు లెక్కించి ధర్మశాస్త్రం ప్రకారం జకాత్ చెల్లించాలి. వ్యవసాయోత్పత్తుల దిగుమతి ఎప్పుడవుతుందో అప్పుడే ఉష్ర్ పేరిట సంవత్సరానికి పంటలు తీసిన రెండు, మూడుసార్లు చెల్లించాలి. వర్షం, వాగువంకల ద్వారా పండే పంటలు, నదీతీరాల తేమ వల్ల పండే చిత్తడి భూముల్లోనూ ఉత్పత్తి అయ్యే ఫలసాయం నుంచి పదో భాగాన్ని ఉష్ర్‌గా చెల్లించాలి. ఆదేరీతిన కృత్రిమ కాలువలు, చెరువులు, జలాశయాలు, సాధారణ, గొట్టపు బావుల ద్వారా పండే భూములు, శ్రమద్వారా పండే భూముల్లో ఉత్పత్తి అయ్యే ఫలసాయంలో 20వ భాగాన్ని చెల్లించాలి.

జకాత్ తీసుకోడానికి అర్హులు..

- ఫకీర్ : పూటగడవని వారు, ఆస్తిపాస్తులు లేకపోగా జీవనోపాధి కోసం శ్రమించే శక్తి లేనివారు, వ్యాధిగ్రస్థులు, అనాథలు, వితంతువులు.
- మిస్కీన్ : ఇతరుల ముందు చేయిచాపని నిరుపేద, అవసరం ఉన్నప్పటికీ ఆత్మాభిమానం వల్ల ప్రజల ముందు చేయిచాపని వారు.
- రుణగ్రస్థుడు : అప్పుతీర్చలేని రుణగ్రస్థులు, ఆస్తిధ్వంసం అయిన వారు. అసాధారణ జరిమానా విధించబడిన వారు. వ్యాపారం దివాలా తీసిన వారు. విపత్తు సంభవించి సర్వం కోల్పోయిన వారు. అసాధారణ ఆపదల్లో చిక్కుకున్న వారు.
- ముసాఫిర్ (బాటసారి): ఆస్తిపరుడైనప్పటికీ ప్రయాణంలో అవసరమైనవారు.
- ఫిసబీలిల్లాహ్ : అల్లాహ్ మార్గంలో ధర్మ సంస్థాపనకు సంబంధించిన పనుల్లో ఉన్నవారు, ధార్మిక విద్యనభ్యసించే వారి సహాయార్థం.
- జకాత్ వసూలు చేసే (ఉద్యోగి) ఆమిలె సదఖాకి జకాత్ నుంచి ఇస్లామియా ప్రభుత్వం జీతం చెల్లించవచ్చు.

నిరుపేదల హక్కు ఫిత్రా..

రంజాన్ నెల రోజుల ఉపవాసాలు ముగిసిన తర్వాత షవ్వాల్ చంద్రదర్శనం జరిగిన మరుసటి రోజు ముస్లిం సోదరులు ఈదుల్ ఫిత్ర్ పండుగ ఘనంగా జరుపుకొంటారు. దీన్నే రంజాన్ అంటారు. ఫిత్రా అనే పదం ఇఫ్తార్ నుంచి వచ్చింది. ఇది ముస్లింలందరిపై విధిగా నిర్దేశింపబడింది. ఫిత్రా దానం అంటే సుమారు పావుతక్కువ రెండుసేర్లు గోధుమలు కానీ, వాటికి సమానమైన ధాన్యాలు కానీ లేక వాటి వెలకు సమానమైన నగదు కానీ, వస్త్రరూపంలో, నగదు రూపంలో చెల్లించవచ్చు. ఫిత్రా దానానికి ఆర్థిక స్థోమతతో ఎలాంటి సంబంధం లేదు. ప్రజలు పేద, ధనిక వర్గ బేధాలు లేకుండా ఫిత్రా చెల్లించాలి. కుటుంబ సభ్యులందరిపై ఫిత్రాదానం చెల్లించాల్సి ఉంటుంది. ఫిత్రాదానం ఈద్ (పండుగ) నమాజ్‌కు ముందే ఇవ్వాలి. పండుగనాడు అందరూ ఆనందోత్సాహాలతో కొత్త దుస్తులతో షడ్రసోపేతమైన భోజనాలతో, బంధుమిత్రుల కోలాహలంతో నిండి ఉంటే మరో పక్క నిరుపేదలు ఆకలితో అలమటించకుండా ఈ పండుగలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో పాటు నెల రోజుల ఉపవాసం ఉండే సమయాన సహజ దౌర్భాగ్యాల వల్ల జరిగే పొరపాట్ల నుంచి ప్రక్షాళన చేసుకోవడం కోసం ఈ ఫిత్రాదానం నిరుపేదల హక్కు అనే దృష్టితో చెల్లిస్తే దైవ ప్రసన్నతకు అర్హులవుతారంటారు.


జకాత్ చెల్లించే వారెవరంటే..

- తప్పనిసరిగా ముస్లిం అయి ఉండాలి
- జకాత్ చెల్లించే స్థోమత కలిగి ఉండాలి
- చైతన్యవంతుడైన వయోజనుడై ఉండాలి
- జకాత్ పుచ్చుకున్న వ్యక్తిని యజమానిగా చేయగలగాలి
- ఖురాన్ చూపించిన పద్ధతుల్లోనే జకాత్ చెల్లించాలి
- జకాత్ చెల్లించే వారు సంకల్ప బలంతో ఉండాలి

వారం వారం.. విష్ణు సహస్ర నామ పారాయణం

» ఐదేళ్లుగా కొనసాగిస్తున్న గిరిధర్ కృష్ణ » నేడు హైదరాబాద్‌లో సువర్ణఘంటా కంకణ ప్రదానం


పారాయణం చేస్తున్న భక్తులు


వెంకట గిరిధర క్రిష్ణ

హనుమకొండ కల్చరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణానికి కఠోరమైన నియమాలు నిష్టలు లేవు. కావాల్సింది భక్తి ఒక్కటే. కుల మత వివక్ష లేకుండా అందరూ పారాయణం చేసుకోవచ్చు. ఏ సమయంలో చేసినా సత్ఫలితాలొస్తాయని నమ్మకం. పరమ రహస్యమైన పరమాత్మ తత్వమంతా ఈ వేయి నామాలలో అంతర్భాగంగా ఉందని నమ్ముతారు. విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణాలు జరిగే చోట విచారాలు, విషాదాలు, నైరాశ్యాలు, కన్నీళ్లు ఉండవని అంటారు. అలాంటి విష్ణు సహస్ర నామ పారాయణాన్ని ఐదేళ్లుగా ప్రతీ శనివారం వారం వారం చేస్తూ రికార్డు సృష్టించిన ఘనత ఒక ప్రభుత్వ ఉపాధ్యాయునికే దక్కింది. హనుమకొండ భీమారం ప్రాంతంలో నివాసం ఉంటున్న పరాంకుశం వెంకట గిరిధర కృష్ణ, శిరీష దంపతులు 2019 సెప్టెంబరు 17న తొలి పారాయణం ప్రారంభించారు. ఆయన వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన భార్య శిరీష కూడా అదే పాఠశాలలో గణితం టీచర్‌గా పని చేస్తున్నారు. గిరిధర్ కృష్ణ పాఠాలు చెప్పడంలోనే కాదు ఆధ్యాత్మిక పారాయణాల్లోనూ ఘనాపాఠీ కావడం గమనార్హం. ఆయనతో పాటు భార్య శిరీష కూడా పారాయణాల్లో పాలు పంచుకుంటున్నారు. తొలుత 11 వారాలు క్రమం తప్పకుండా చేయాలన్న ఈ పారాయణాల పరంపర 11 నుంచి 20కి, 20 నుంచి 25, 40, 50 ఇలా పొడిస్తూ.. మరో నాలుగు వారాలు అయితే ఏకంగా 300 పారాయణాలకు చేరుకోనుంది. ప్రతివారం ఏదో దేవాలయంలోనో లేక స్నేహితులు, బంధువుల ఇళ్లల్లోనే 20 నుంచి 50 మంది మహిళల, మిత్రుల సహకారంతో ప్రతి శనివారం సాయంత్రం 7 నుంచి ఈ పారాయణం కొనసాగుతూనే ఉంది. అలాగే పాపికొండలు వెళ్లినప్పుడు పడవలో, ఢిల్లీ, మధుర, బృందావనం ప్రదేశాలకు వెళ్లినప్పుడు విమానంలో శ్రీరంగం, అయోధ్య లాంటి ప్రదేశాలకు వెళ్లినప్పుడు రైలులోనూ పారాయణాలు కొనసాగించడం విశేషం. కరోనా కష్ట కాలంలోనూ ఈ పారాయణాలను కొనసాగించారు. వందవ పారాయణం చేసినప్పుడు అఖండ పారాయణం అంటే శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి 7 గంటల వరకు నిరంతరం 120కి పైగా పారాయణాలు చేయించారు గిరిధర్. అదే విధంగా 250 పారాయణాల అనంతరం కూడా మరో సారి అఖండ పారాయణం పూర్తి చేశారు. ఇదే క్రమంలో సుదర్శన యాగం కూడా నిర్వహించారు. తిరుమల తిరుపతిని దర్శించుకున్నప్పుడు జరిగిన పలు ప్రత్యక్ష సంఘటనలే తనను ఈ శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణానికి శ్రీకారం చుట్టేలా చేశాయని గిరిధర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు 296 వారాలపాటు అంటే ఐదేళ్లగా ఈ పరంపర కొనసాగుతోందని, భగవంతుని కృపతో వేయి వారాలు కొనసాగిస్తామన్న నమ్మకం ఉందన్నారు.

నేడు సువర్ణ ఘంటా కంకణ ప్రదానం

హైదరాబాద్‌లోని సీవీ రామన్ అకాడమీ, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో పారాయణ ఘనాపాఠి గిరిధర క్రిష్ణను శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణ వైభవ రత్న బిరుదుతోపాటు సువర్ణ ఘంటా కంకణ ప్రదానం చేయనున్నట్టు కార్యక్రమ నిర్వాహకుడు, అకాడమీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేశ్ వాది వెంకటేశ్వర్‌రావు చెప్పారు.

వెంకన్నకు జోరుగా మొక్కులు

» కొనసాగుతున్న ఎర్రగట్టు జాతర
» చిన్న రథచక్రాల బండ్ల ప్రదక్షిణ


స్వామివారికి పూజలు చేస్తున్న ఆలయ అర్చకులు


స్వామి వారి గండ దీపానికి తైలం పోసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

హసన్‌పర్తి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఎర్రగట్టు వెంకన్న జాతర రెండోరోజు భక్తుల రాకతో శనివారం ఘనంగా సాగింది. ఈవో వెంకట్రావుతో పాటు 14 మంది ఆలయ ధర్మకర్తల సమక్షంలో ఆలయ పూజారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల తాకిడి పెరగడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజు శనివారం చిన్న రథచక్రాల బండ్ల ప్రదిక్షణ భక్తులను ఆకట్టుకుంది. భక్తులు వివిధ గ్రామాల నుంచి మేకలు, గొర్రెలు, ఎడ్ల బండ్ల రథచక్రాల బండ్లతో వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి పర్యవేక్షణలో కేయూ ఇన్‌స్పెక్టర్ సుంకరి రవికుమార్, ఎస్సైలు శ్రీకాంత్, రవీందర్ పోలీసు సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

భద్రకాళి అమ్మవారి సన్నిధిలో సినీ హీరో శ్రీకాంత్


భద్రకాళి అమ్మవారిని దర్శించుకుంటున్న శ్రీకాంత్

వరంగల్ కల్చరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సుప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీకాంత్ దర్శించుకున్నారు. శనివారం ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్ ముందుగా వల్లభ గణపతిని అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు అమ్మవారి శేష వస్త్రాలను శ్రీకాంత్‌కు అందజేసి ఆశీర్వచనం చేశారు. శ్రీకాంత్ వెంట ప్రముఖ వైద్యులు డాక్టర్ పాములపర్తి రామారావు, ఆలయ సిబ్బంది కూచన హరినాథ్, ఫొటోగ్రాఫర్ శ్యామ్, అశోక్, సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అమ్మవారి దర్శనార్థంకు వచ్చిన శ్రీకాంత్‌తో భక్తులు సెల్ఫీలు, ఫొటోలు దిగారు.

సినిమా షూటింగ్‌లకు వరంగల్ ఎంతో అనుకూలం

చారిత్రక నగరంగా పర్యాటక ప్రాంతమైన వరంగల్ సినిమా షూటింగ్‌లకు అనుకూలమైందని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ అన్నారు. తాను భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడం ఇది రెండోసారి అన్నారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ పెద్ద నగరమని ఇక్కడ అనేక చారిత్రక ప్రదేశాలు ఉన్నాయన్నారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ కూడా మంజూరు కావడంతో ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగానే కాకుండా సినిమా షూటింగ్‌లకు కూడా అనుకూలమని అన్నారు. వ్యక్తిగత పనిపై వరంగల్‌కు రావడంతో అమ్మవారిని దర్శించుకున్నానని తెలిపారు.

ఎంచక్కా తాటిచెట్టు ఎక్కేయొచ్చు..



సహజంగా గౌడన్నలు తాటిచెట్లు ఎక్కుతారు. అందుకు వారు తమ సంప్రదాయ పరికరాలైన మోకులు వినియోగిస్తారు. కానీ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దత్తత గ్రామమైన ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తిలో మాత్రం ఆదివాసీలు తాటికల్లు గీస్తారు. అయితే ఇక్కడి ఆదివాసీలు మాత్రం ఇదిగో ఇలా తాటిచెట్లకు కంక బొంగులు కట్టి ఎక్కుతారు.

ఫొటోలు : 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, జయశంకర్ భూపాలపల్లి







అభివృద్ధికి అడుగులు

(3వ పేజీ తరువాయి)

ఒంటి గంటకు శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు, అక్కడి నుంచి కాన్వాయ్‌లో వేదిక వద్దకు చేరుకుంటారు. 1.10 నుంచి 1.20 మధ్య వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను, ఇందిరా మహిళా శక్తి బస్సులను సందర్శిస్తారు. 1.25 నుంచి 3 గంటల వరకు ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొంటారు. తిరిగి 3.10 గంటలకు శివునిపల్లి హెలిప్యాడ్ నుంచి బేగంపేటకు తిరుగు ప్రయాణం అవుతారు.

వేదిక పైనుంచే రిమోట్ ద్వారా..

స్టేషన్‌ఘన్‌పూర్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వేదిక పైనుంచే శంకుస్థాపన చేయనున్నారు. నియోజ కవర్గంలో 13 శాఖలకు సంబంధించి రూ.800 కోట్లతో 30పనులకు రిమోట్ ద్వారా శ్రీకారం చుడతారు. దీని కోసం వేదికకు ఎడమ వైపున ఒకేచోట శిలాఫలకాలను ఏర్పాటు చేశారు. వీటిని ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయగా సీఎం రేవంత్‌రెడ్డి వేదిక పైనుంచి రిమోట్ నొక్కి పనులను ప్రారంభిస్తారు.

సీఎం శంకుస్థాపన చేసే పనులు ఇవే..

జఫర్‌ఘడ్ మండలం కోనాయచలం వద్ద రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్టేషన్‌ఘన్‌పూర్ శివారు పల్లగుట్ట క్రాస్‌రోడ్డు వద్ద రూ.5.50కోట్లతో నూతన డిగ్రీ కాలేజీ, రూ.45.5కోట్లతో -ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, రూ.26 కోట్లతో ఘన్‌పూర్‌లో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్‌కు శ్రీకారం చుడతారు.


సభ స్థలిని పరిశీలిస్తున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్

రూ.148.76కోట్లతో దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా ఆర్‌ఎస్ ఘన్‌పూర్ మెయిన్ కెనాల్ సీసీ లైనింగ్ పనులు, రూ.25.6కోట్లతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750ఇందిరమ్మ ఇళ్లు, రూ.15కోట్లతో స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి తాటికొండ, జిట్టగూడెం మీదుగా మల్లన్నగండి వరకు రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే రూ.23.5కోట్లతో పలు బీటీ రోడ్ల నిర్వహణ పనులు, మహిళా శక్తి కింద 7 ఆర్టీసీ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, బ్యాంకు లింకేజీ రుణాలకు గాను రూ.15.87కోట్లు, రూ.కోటితో స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎన్పీడీసీఎల్ డివిజనల్ కార్యాలయ నిర్మాణం, రూ. 11.01కోట్లతో రఘునాథపల్లి మండలం కుర్చపల్లి, జఫర్‌ఘడ్ మండలం సాగరం, చిల్పూరు మండలం కొండాపూర్, రఘునాథపల్లి మండలం ఫతేషాపూర్, ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణాలు, రూ.2కోట్లతో బంజారా భవన్, రూ.12.9కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్లతండా వరకు రోడ్డు నిర్మాణం, రూ.245.25కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టనున్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఎంపీ కావ్యతో కలిసి విలేకరుల సమావేశం

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, అందులో భాగంగానే రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు చేశారని, అందుకు గాను ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం నిర్వహిస్తున్న ప్రజాపాలన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ఎంపీ కడియం కావ్యతో కలిసి శనివారం సభా స్థలిని పరిశీలించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి, కాంగ్రెస్, సీఎంరేవంత్ ఆహ్వానం, కార్యకర్తల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్‌లో చేరారన్నారు. పార్టీలో చేరిన తొమ్మిది నెలల కాలంలో అడిగిందే తడువుగా నియోజకవర్గ అభివృద్ధికి సీఎం మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చి, టెండర్లు పిలిచిన తర్వాత అగ్రిమెంట్‌లు పూర్తయిన వాటికే సీఎం శంకుస్థాపనలు చేస్తున్నారన్నారు. ఈ పనులను 18 నెలల లోపు పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు.

15 నెలల కాలంలోనే కనీవినీ ఎరుగని అభివృద్ధి : ఎంపీ కడియం కావ్య

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి వరంగల్‌కు అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేశారన్నారు. ఆయన కృషితో మామునూరు ఎయిర్‌పోర్టు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, అభివృద్ధికి, కుడా మాస్టర్ ప్లాన్, కోచ్ ఫ్యాక్టరీ, అవుటర్ రింగ్ రోడ్డు అభివృద్ధికి రూ.5,500 కోట్ల నిధులు సీఎం మంజూరు చేశారన్నారు. ఇక ఘన్‌పూర్ నియోజకవర్గానికి కూడా రూ.800 కోట్లు మంజూరు చేశారన్నారు. కాజీపేట డివిజన్ కోసం కృషి చేస్తున్నామని, రైల్వే ప్రతిపాదించిన కొత్త రైల్వే లైన్లను నిలిపివేయాలని రైల్వే మంత్రి అశ్విన్‌వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం అందించామన్నారు. సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, పార్టీ మండలాధ్యక్షుడు శిరీష్ రెడ్డి, నాయకులు అంబటి కిషన్‌రాజ్, నరేందర్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, అన్నం బ్రహ్మారెడ్డి, కోతి రాములు, రాజేష్‌నాయక్, రజాక్‌యాదవ్, ఇల్లెందుల విజయ్, రాపోలు శివచరణ్ రెడ్డి, పోశాల కృష్ణ, నీలం యువరాజ్, జానీపాషా, కాసాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య

టెన్షన్.. టెన్షన్!

» సీఎం పర్యటన నేపథ్యంలో పలు పార్టీల నిరసనలు
» నీటి విడుదల, హామీల అమలు, ఎండిన పంటలకు పరిహారం కోసం డిమాండ్

జనగామ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆయన రాక నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఎం పార్టీలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. చెరువులను నింపడం, ఎండిన పంటలకు పరిహారం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, పెండింగ్ పనులు పూర్తి కాకపోవడం లాంటి అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డిపై మూడు పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. గోదావరి జలాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపకపోవడంతో జిల్లావ్యాప్తంగా పంటలు ఎండిపోయాయని సీపీఎం విమర్శిస్తోంది. ఈ క్రమంలోనే సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా శనివారం ఆందోళనలను నిర్వహించింది. ఎండిన పంటలకు ఎకరాకు రూ. 50వేల పరిహారం ఇవ్వాలని, ఈ విషయంపై ఆదివారం జరిగే సభలో ప్రకటన చేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తోంది. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, చెరువులను నింపాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేస్తోంది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో లెదర్ పార్కు, పాలకుర్తి మండలంలోని చెన్నూరు రిజర్వాయర్ పనుల పూర్తి, జనగామలో పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు వంటి డిమాండ్లను బీజేపీ లేవనెత్తుతుంది. కాగా.. మూడు పార్టీల డిమాండ్ల నేపథ్యంలో సీఎం పర్యటన ఏ విధంగా సాగుతుందన్నది చూడాల్సి ఉంది.



తొర్రూరు శివారు ఆకేరువాగు బ్రిడ్జిపై ఆందోళన చేస్తున్న రైతులు

రైతులకు సాగునీరు అందించాలి

తొర్రూరు రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ఆకేరు వాగుపై ఆధారపడి సాగు అవుతున్న పంట పొలాలకు సాగునీరు అందించాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు ఆలకుంట్ల సాయన్న డిమాండ్ చేశారు. శనివారం మడిపల్లి గ్రామ శివారులోని ఆకేరు వాగుపై ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆకేరు వాగులోకి నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం సాగు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, నలమాస సంపత్, చీకటియిన వెంకటనారాయణ వెంకటయ్య, దేవరాజ్, బానోత్ వెంకన్న పాల్గొన్నారు.

టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించాలి


విద్యార్థినికి పరీక్ష ప్యాడ్‌ను పంపిణీ చేస్తున్న రిటైర్డ్ హెచ్‌ఎం బుక్క పరమేశ్వరయ్య

కురవి, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి విద్యార్థులు మంచిగా చదివి, ఉత్తమ ఫలితాలు సాధించాలని హెచ్‌ఎం వహీద్ అన్నారు. కురవికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం బుక్క పరమేశ్వరయ్య తన భార్య బుక్క వీరమ్మ స్మారకార్థం 42 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య, వివేకన్న, విజయ్ రాజ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

కేసముద్రం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం విలేజి ఉన్నత పాఠశాలలో శనివారం విప్రిస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 18 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి, హెచ్‌ఎం వెంకట్రాంనర్సయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక కూపన్లు ఇవ్వాలి



నెల్లికుదురులో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నెల్లికుదురు, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : ఇల్లు కట్టుకునే ప్రతీ ఒక్కరికీ ఇసుక కూపన్లు ఇవ్వాలని సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు మాట్లాడారు. ప్రభుత్వం ఇసుక రవాణా చేయకుండా ఆకేరు వాగు వద్ద కందకాలు తవ్వడం వలన రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. ఇప్పటికైనా ఇల్లు నిర్మించుకునే యజమానులకు ఇసుక కూపన్లు ఇచ్చి ఇసుక రవాణా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల బాబుగౌడ్, తొట యాకయ్య, బానాలయాకయ్య, పుల్లయ్య, మంగ్యా, మారెపాక వెంకన్న, బిక్షపతి, తొట యాకయ్య, ఎల్లయ్య, బత్తిని వెంకన్న, లక్కా, నర్సు, పాల్గొన్నారు.

బైరటీస్ రాయి లారీ పట్టివేత

• ముగ్గురిపై కేసు నమోదు

గార్ల, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : శేరిపురం ఐటీడీఏ ప్రాంతంలో నిల్వచేసిన బైరటీస్ రాయిని రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తుండగా.. పోలీసులు శనివారం రాత్రి పాత పోచారంలో పట్టుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రియాజ్ పాషా తెలిపారు. బైరటీస్ రాయిని తరలిస్తుండగా బాగన్నాయి బైల కోదాడకు చెందిన దారావసేని పూర్ణ చందర్‌రావు, పోచారం గ్రామానికి చెందిన పసుపులేటి వెంకటేశ్వర్లు, మాజీ బైరటీస్ ఉద్యోగి చిల్లా వాసుదేవరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పట్టుబడ్డ లారీని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వివరించారు.

కొనసాగుతున్న సోషల్ ఆడిట్

తొర్రూరు రూరల్, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2023-2024 సంవత్సరానికి జరిగిన పనులపై 15వ విడత సోషల్ ఆడిట్ గ్రామాల్లో కొనసాగుతోంది. మండలంలోని 29 గ్రామాల్లో కూలీలకు రూ.3,38,50,285 చెల్లించగా, మెటీరియల్ పేమెంట్‌గా రూ.26,56,609 మొత్తం రూ.3,62,06,894 పనుల జరిగాయి. వీటిపై ఎప్పటి అవకతవకలను పరిశీలించి ప్రక్షాళన చేస్తారు. వనులు పూర్తిస్థాయిలో జరిగాయా అనే దానిపై ఆరా తీయనున్నారు. ఇందుకుగాను గ్రామాల్లో 10బృందాలు ఏర్పడి ఆడిట్ బృందం కూలీల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. ఆడిట్ పూర్తయిన తర్వాత ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, ప్రజలకు వివరిస్తామని డీఆర్‌డీఏ ఎస్‌ఆర్పీ చంద్రశేఖర్ వెల్లడించారు.

ఎండీటీ చికిత్సతో కుష్ఠువ్యాధి నివారణకు చెక్

• మరిపెడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి

మరిపెడ, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : ఎండీటీ చికిత్సతో కుష్ఠువ్యాధికి చెక్ పెట్టొచ్చని మరిపెడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి అన్నారు. శనివారం స్థానిక పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లతో ఆయన కుష్ఠు వ్యాధి నివారణపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. మార్చి 16 నుంచి 31 వరకు కుష్ఠు వ్యాధి నివారణ, నిర్ధారణపై ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు ఇంటింటా సర్వే జరిపి కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈవ్యాధి మైక్రో బాక్టీరియం లెప్రీ అనే క్రిమి వల్ల వ్యాపిస్తుందని గుర్తు చేశారు. ఇది వంశపార పర్యంగా వచ్చేది కాదన్నారు. మొదట్లో ఈ వ్యాధిని గుర్తిస్తే ప్రభుత్వం అందిస్తున్న ఎండీటీ చికిత్సతో వ్యాధి నయమవుతుందన్నారు. సమీక్షలో డాక్టర్ స్వామి, సూపర్‌వైజర్లు కృష్ణ, సుధ రాణి, లక్ష్మీకుమారి, వెంకన్న, పల్లె దవాఖానా సిబ్బంది, ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించేలా బోధన చేయాలి

• అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో



సీరోలు ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లెనిన్ వత్సల్‌టొప్పో

సీరోలు, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించేలా విలువలతో కూడిన విద్యనందించాలని అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో సూచించారు. సీరోలు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కార్యక్రమానికి ఎంపిక కాగా, శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మౌళిక భాషాగణిత సామర్థ్యాల సాధన (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్)ను ఉపయోగించి బోధన చేయాలని సూచించారు. అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లాలో 15 ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి 3, 4, 5 తరగతులకు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అజాద్‌చంద్రశేఖర్, డీఎస్వో అప్పారావు, ఎంఈవో లచ్చిరామ్, తహసీల్దార్ శారద, జీసీడీవో విజయకుమారి, హెచ్‌ఎంలు అరుణశ్రీ, బంగారి, రామలింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు వినియోగించుకోవాలి

● గూడూరు, (ఆంధ్రజ్యోతి) : కృత్రిమ మేధ ఆధారిత బోధనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఈవో రవీందర్ రెడ్డి అన్నారు. మచ్చర్లలో కృత్రిమ మేధ ఆధారిత బోధనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు కృత్రిమ మేధ ఆధారిత విద్యాబోధన ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఎంఎవో ఆజాద్ చంద్రశేఖర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, ఎంఈవో రవికుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం గుగులోతు మంగీలాల్, హెచ్‌ఎం ప్రభాకర్, ఎఫ్ఎలన్ వెంకటేశ్వర్లు, వీఆర్పీ జితేందర్, ఇస్తావత్ చందు పాల్గొన్నారు.

● కేసముద్రం, (ఆంధ్రజ్యోతి) : ఇంటికన్నె ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధ (ఏఐ)పై శిక్షణనిచ్చే పైలట్ ప్రాజెక్టును మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి ప్రారంభించారు. మూడు నుంచి ఐదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు కృత్రిమ మేధపై శిక్షణ నిస్తారని తెలిపారు. భవిష్యత్తు అంతా కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానంతోనే నడుస్తుందని, విద్యార్థులు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకునేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని తెలిపారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎడ్ల సంపత్ రెడ్డి, హైస్కూల్ హెచ్‌ఎం టి.శారదాబాయి, పీఎస్ హెచ్‌ఎం కె.హేమాజీ, పంచాయతీ కార్యదర్శి సరితారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● తొర్రూరు రూరల్, (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు సాంకేతిక విద్యాబోధన ఒకవరం లాంటిదని ఎంఈవో బుచ్చయ్య అన్నారు. అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో ఏఐ విద్యాబోధనను ప్రారంభించి, ఎంఈవో మాట్లాడారు. పాఠశాల చైర్‌పర్సన్ లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనుబాబు, అమ్మాపురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎ జి.యాకూబ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వీరబ్రహ్మచారి

రైతులకు సాగునీరందించాలి

• అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి

మహబూబాబాద్ టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పంటలకు సాగునీరందించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో శనివారం వ్యవసాయ, నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి మాట్లాడుతూ సాగునీటి సరఫరాకు సంబంధించి ప్రణాళికలు రూపొందించి, రైతులకు ఇబ్బందులు లేకుండా సాగు నీరందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, నీటిపారుదల శాఖ ఎస్ఈ సర్వం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులను నొక్కుతున్న సర్కార్ : టీఆర్ఎస్

మహబూబాబాద్ టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు ప్రజాసమస్యలపై ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మునిసిపల్ మాజీ చైర్మన్ మార్నేని వెంకన్న అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుంచి ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని సస్పెన్షన్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, ప్రజాసమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును అసెంబ్లీలో ఎండగట్టిన జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేశారని ఆరోపించారు. జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, బీఆర్ఎస్ నాయకులు తేళ్ల శ్రీనివాస్, జెరిపోతుల వెంకన్న, బానావత్ అశోక్‌నాయక్, మార్నేని రఘు, దాసరి రావిష్, సలీం, ఉంగాల కిషన్‌నాయక్, దామనాయక్, అంబరీష, వెంకటరెడ్డి,నిరేష్‌రాయ్, బోడ లక్ష్మణ్, రాజేష్, రామకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.


ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బిల్లులను విడుదల చేయాలి : టీపీటీఎఫ్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్ జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ మొదలగు బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బల్లాపి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లోని సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 మార్చిలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇప్పటివరకు నేటి వరకు రావాల్సిన బకాయిలు రాకపోవడంతో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడం దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఉపాధ్యాయుల పక్షాన నిలబడి పెండింగ్‌లో బిల్లులు ప్రభుత్వం మంజూరు చేసేలా కృషి చేయాలన్నారు. జిల్లా పునర్వ్యవస్థీకరణ జరిగి జెడ్పీ జీపీఎఫ్ సెక్షన్ వివిధ జిల్లాలకు మారిన తర్వాత కుమార్తె వివాహం, గృహ నిర్మాణం, ఆరోగ్యం విషయంలో గాని జెడ్పీ జీపీఎఫ్‌లోన్, పార్ట్ ఫైనల్ మొదలగు లోన్లు అప్లై చేసుకున్న ఉద్యోగులకు సయాప్లపై రాలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మార్చి నెల చివరి వరకు చెల్లిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని కోరారు. యాకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శ్రీనివాస్, సైదులుపాషా, పద్మావతి, బిక్షపతి, నవీన్, రాజు పాల్గొన్నారు.

‘తొర్రూరు సమస్యల పరిష్కారానికి పోరాటం’

● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల తీర్మానం


అభివాదం చేస్తున్న అఖిలపక్షం నాయకులు

తొర్రూరు, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : డివిజన్ కేంద్రమైన తొర్రూరు ప్రాంత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ, సీపీఎం, సీపీఐ మాస్‌లైన్ పార్టీల ఆధ్వర్యంలో శనివారం తొర్రూరులోని విశ్రాంతి భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ తొర్రూరులో వందపడకల ఆస్పత్రి నిర్మాణం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని, డ్రైనేజీకి, మెయిన్‌రోడ్డు మధ్యలో సీసీ రోడ్ల నిర్మాణం, పెద్దచెరువు కట్టపై మినీ ట్యాంక్‌బండ్ పనులు పూర్తి చేయాలన్నారు. పట్టణంలో నిర్మించి ఉన్న 280 డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులైన పేదలకు అందిస్తూ ఇతర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తదితర సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తామని, ప్రజాప్రతినిధులు సమస్యల పరిష్కారానికై చొరవ చూపి వెంటనే పనులు ప్రారంభించాలని, లేనిచో అఖిలపక్ష ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు విశ్వేశ్వర్‌రావు, కొత్తపల్లి రవి, సాయిలు, ఆశోక్, రంగంద్రయ్య, మంగళపెల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, నారాయణ, సోమిరెడ్డి, ప్రవీణ్‌రాజ్, వివిధ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

‘ఉద్యోగ నియామకాలు ఆపాలి’


ఎమ్మార్పీఎస్ దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న కిషన్‌నాయక్

నెహ్రూసెంటర్, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు ఆపాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కిషన్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ చేపట్టిన దీక్షలు శనివారం 26వ రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ చట్టబద్ధత డిమాండ్ న్యాయమైనదేనని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించగానే దేశంలో మొట్టమొదటిసారి ఎస్సీ వర్గీకరణ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, అప్పటి వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల పీరయ్య, రమేష్, వినోద్‌రెడ్డి, చలగొల వెంకన్న, ఇసంపెల్లి రవి, కందిపాటి బిక్షపతి, శేషం కిరణ్‌కుమార్, జెరిపోతుల నారాయణ, జల్లేంద్రచారి పాల్గొన్నారు.

సాగునీరు అందించడంలో విఫలం

• సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్


మాట్లాడుతున్న సాదుల శ్రీనివాస్

డోర్నకల్, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ రంగం రాష్ట్రంలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. డోర్నకల్‌లో మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మిర్చి, పసుపు, తదితర వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు శెట్టి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు బొమ్మిన ఆశోక్‌కుమార్, మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్, సభ్యులు పెంటిక వెంకట్రాములు, కొదవల్ల సైదులు, గందు రవి, బొబ్బ వెంకటలక్ష్మి, దాసరి మల్లేశం, ఎండి.నవాజ్, జయమ్మ పాల్గొన్నారు.

స్వర్ణలక్ష్మి పండుగ వేడుకలు


గుండెపుడిలో స్వర్ణలక్ష్మి పండుగ వేడుకలను ప్రారంభిస్తున్న ఊరి పెద్దలు

మరిపెడ, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : గుండెపుడిలో శనివారం దళిత కాలనీలో స్వర్ణలక్ష్మి పండుగ వేడుకలను ఊరిపెద్దలు మొక్కులు చెల్లించి ప్రారంభించారు. రెండురోజులు పాటు నిర్వహించే ఈ వేడుకలకు ఎస్సీ కాలనీ లో ఆ కాలనీ వాసులు అన్ని ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ నూకల కిషన్‌రెడ్డి, గ్రామస్థులు మురికిరెడ్డి ఉప్పిరెడ్డి, గాయం జగదీశ్వర్‌రెడ్డి, పులుసు చిరంజీవి, బోడపట్ల రవి, ఎస్సీ కులపెద్దలు పాల్గొన్నారు.

మరిపెడలో కాన్షీరాం జయంతి

మరిపెడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం జయంతి వేడుకలను శనివారం మరిపెడ బీఎస్పీ శ్రేణులు ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కాన్షీరాం పేదల కోసం పోరాడిన చరిత్ర అనన్యమైనదని గుర్తు చేశారు. జెనిక సువర్ణకృష్ణమూర్తి, గుగులోత్ మోహన్, రామారావు, దేవేందర్, ఉపేందర్, కత్తుల శ్రీను, కార్తీక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ

మరిపెడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ నేత నూకల శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల అకాల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ శనివారం పరామర్శించారు. శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. రెడ్యానాయక్ వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అమ్ముతూరావు, గుగులోత్ వెంకన్న, రాంబాబు, రవీందర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

‘జీపీ కార్మికుల బకాయిలు చెల్లించాలి’

తొర్రూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి అన్నారు. శనివారం తొర్రూరులో పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రంఅందించారు. నాయకులు బీకు, సోమ నర్సయ్య, ప్రమోద్, యాకయ్య, గుంశాపెళ్, రాజు ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

పెద్దవంగర, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని, ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలనుపెంపొందించుకోవాలని ఎంఈవో బుధారపు శ్రీనివాస్ అన్నారు. శనివారం పెద్దవంగరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నూతన బోధన విధానాలలో భాగంగా కృత్రిమ మేధ (ఏఐ) ల్యాబ్‌ను ప్రారంభించారు. చిట్యాల హెచ్‌ఎం విజయకుమార్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ స్వాతి, సునీత, ఉపాధ్యాయులు కవిరాజు, ప్రదీప్, అంబ భవాని, అనూష, సురేష్, సంతోష్, నిరంజన్, రమాదేవి, పాల్గొన్నారు.

గుండెపోటుతో మునిసిపల్ ఉద్యోగి కృష్ణయ్య మృతి



మహబూబాబాద్ టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మానుకోట మునిసిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సుంకర కృష్ణయ్య (57) గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. జిల్లాలోని మరిపెడ మండలం గుండెపుడి గ్రామానికి చెందిన కృష్ణయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స అందిస్తుండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు తెలిపారు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామం గుండెపుడికి తరలించారు. విషయం తెలుసుకున్న మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్, అధికారులు ప్రవీణ్‌బాబు, కుమార్, తెలంగాణ మునిసిపల్ ఉద్యోగుల సంఘం నేతలు సింగు రమేష్, సుదాకర్, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, విజయ్, శ్రీకాంత్, మధుసూదన్, తదితరులు గుండెపుడికి చేరుకుని కృష్ణయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛాలుంచి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడు కృష్ణయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ జేఏసీ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా సారయ్య



కేసముద్రం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా కేసముద్రం విలేజికి చెందిన పందుల సారయ్యను నియమించినట్లు సంఘం రాష్ట్ర వైస్‌చైర్మన్ నత్తి కార్నెల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ సుదీర్ఘపోరాట ఫలితంగా వర్గీకరణపై సుప్రీం తీర్పువెలువడగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసిందని, ఈ మేరకు కేంద్రం పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. తన నియామకానికి సహకరించిన సంఘం, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

‘కార్మికులకు పరిహారం అందించాలి’

కేసముద్రం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ, ఇతర రంగాల్లో కార్మికులకు 10 నెలలుగా సంక్షేమబోర్డు నుంచి పథకాల పరిహారం డబ్బులు నిలిచిపోయాయని, వీటిని వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో శనివారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరేష్, కంచ వెంకన్నల ఆధ్వర్యంలో ప్లకార్డులను పట్టుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బోల్లాల రాంమోహనరావ్, దరావత్ రమేష్, మాచర్ల వెంకన్న, పాము రవి, యాకన్న పాల్గొన్నారు.

‘సభలను జయప్రదం చేయండి’

మహబూబాబాద్‌రూరల్, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో ఈ నెల 21 నుంచి 23 వరకు అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) 3వ జాతీయ మహాసభలను నిర్వహించనున్నట్లు, ఆ సభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు పొన్నన్న పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం జాతీయ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నన్న మాట్లాడుతూ దేశంలో బీజేపీ సర్కార్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బండపెల్లి వెంకటేశ్వర్లు, బాస్కర్‌రెడ్డి, పాపారావు, మల్లయ్య, నారాయణ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ వెంటనే చెల్లించాలి

తొర్రూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర పూర్వపు అధ్యక్షుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం తొర్రూరులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు పరచకపోవడం సరికాదన్నారు. ఈనెల 18న బయ్యారం మండల కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభలకు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు బందు మహేందర్, కిరణ్, ఎల్లయ్య, యాదగిరి, నర్సింహా, బిక్షం, ముంగీలాల్ తదితరులు ఉన్నారు.

సభను జయప్రదం చేయండి : సీపీఎం

మహబూబాబాద్ టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ అర్బీ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించే సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అల్లి శ్రీనివాసరెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు సూర్నపు సోమయ్య పిలుపునిచ్చారు. స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో శనివారం సీపీఎం పట్టణ కమిటీ సమావేశాన్ని కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సోమయ్య మాట్లాడుతూ సీపీఎం కేంద్ర కమిటీసభ్యులు జిన్నగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జి.రాములు, నూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ హాజరవుతారన్నారు.

